# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

శుక్రవారం - 8 - ఆగస్టు - 2025 : పేజీలు 8




## రైతులకు మెరుగైన సేవలు అందించండి

### ఎమ్మెల్యే పరిటాల సునీత



**రాప్తాడు, ఆగస్టు 7, మనంన్యూస్:** రైతులకు అనునిత్యం అందుబాటులోఉంటూమెరుగైన సేవలు అందించాలని.. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల నూతన కమిటీ సభ్యులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు.

మిగతా 2లో

## విద్యలో ప్రతిభ చూపిన పోలీసు సిబ్బంది పిల్లలను సత్కరించిన జిల్లా ఎస్పీ

### 107 మంది పోలీసు పిల్లలకు రూ. 6,23,500/- ప్రతిభా పురస్కరాలు అందజేసిన జిల్లా ఎస్పీ జగదీష్




పదవ తరగతి, ఇంటర్ , ఎంటెక్, ఎంబిఎ లలో మంచి మార్కులు సాధించిన 107 మంది పోలీసు పిల్లలకు మొత్తం రూ. 6,23,500/- ల విలువ చేసే చెక్కులను జిల్లా పోలీసు సంక్షేమ నిధి నుండీ ప్రోత్సహకాలు మరియు ప్రశంసా పత్రాలు ఎస్పీ అందజేశారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ మాట్లాడారు. పోలీసు పిల్లల ప్రతిభను గుర్తించడంతో పాటు పోలీసు కుటుంబాలను గౌరవించాలనే మెరిట్ స్కాలర్ షిప్పులు అందజేస్తున్నాం.



**అనంతపురం క్రైమ్ ఆగస్టు 7 మనంన్యూస్** పోలీసు పిల్లలు 2024-25 సం.లో చక్కగా చదివి మంచి మార్కులు సాధించి ప్రతిభా పురస్కరాలు అందుకోవడం ప్రశంసనీయం. మున్ముందు కూడా చదువుల్లో రెట్టింపు కృషి చేయాలి. లక్ష్యం చేరే వరకు అలసత్వం వద్దు. పట్టుదల, కృషి ముఖ్యం. సమాజంలో మంచి పౌరులుగా తయారు కావాలి. ఇతర పిల్లలకుస్ఫూర్తినిచ్చేవిధంగాచదువులో రాణించడమే కాకుండా నిజజీవితంలో కూడా కూడా ఆదర్శంగా నిలవాలి. పిల్లలకు మంచి భవిష్యత్తు కల్పించడంలో తల్లి దండ్రులు నిరంతరం కష్టిస్తున్నారు. పిల్లలు కూడా

మిగతా 2లో

## చేనేత రంగాన్ని పూర్తిస్థాయిలో

# అభివృద్ధి చేస్తాం

- ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్
- భారత సంస్కృతి ప్రతీకగా చేనేత రంగం.. కలెక్టర్ చేతన్
- చేనేతలు బాగుంటూనే ధర్మవరం బాగుంటుంది.. పరిటాల శ్రీరామ్
- చేనేత కార్మికుల సమస్యలపై చిత్తశుద్ధితో కూటమి ప్రభుత్వం స్పందిస్తుంది
- జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి



చేనేత రంగాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని, చేనేత సోదరులకు సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని, వారసత్వ రంగమైన చేనేతను అభివృద్ధి చేయుడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యము అని ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు కదిరి గేటు వద్ద గల నేతన్న విగ్రహపు వద్ద నేతన్న విగ్రహానికి 11వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకల సందర్భంగా పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**ధర్మవరం ఆగస్టు 7 మనం న్యూస్ :** మంత్రితోపాటు ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి కూడా నేతన్న విగ్రహానికి పూలమాల వేశారు. తదుపరి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కలెక్టర్ చేతన్ కూడా నేతన్న విగ్రహానికి పూలు వేశారు. అనంతరం సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ చేనేత కేవలం జీవనోపాధి మాత్రమే కాకుండా మన సంస్కృతికి మన ప్రత్యేకతకు నిదర్శనం అని తెలిపారు. నేటి ఎన్డీఏ ప్రభుత్వం నేతన నేస్తం పథకం

మిగతా 2లో



## నియోజకవర్గాల స్థాయిలో ఎంఎస్ఎంఈ పార్కులు పూర్తి కావాలి

### కలెక్టర్లతో సిఎస్ వీడియో సమావేశం





**అనంతపురము, కలెక్టరేట్ ఆగస్టు 07 మనంన్యూస్ :** స్వర్ణ ఆంధ్ర పి-4 ఫౌండేషన్, అసెంబ్లీ నియోజకవర్గస్థాయిలోఎంఎస్ఎంఇ పార్కులు ఏర్పాటు, ముఖ్యమైన ప్రాజెక్టులకు సంబంధించిన భూ సంబంధిత అంశాలు, జిల్లా స్థాయి లాజిస్టిక్ ప్రణాళికలు, జిల్లాల్లో పిపిపి విధానంలో ప్రాజెక్టులు, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, డాక్యుమెంట్ అప్లోడ్ ఏజెంట్స్పేస్ తదితరఅంశాలపైగురువారంరాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంబంధితశాఖలకార్యదర్శులు,రాష్ట్ర ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్,

మిగతా 2లో



## గ్రామ సభలు నిర్వహించి భూసేకరణ వేగవంతం చేయండి

- సోలార్ పవర్ ప్రాజెక్టులపై సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



**పుట్టపర్తి, ఆగస్టు,7 మనం న్యూస్ :** సోలార్ పవర్ ప్రాజెక్టుల ఏర్పాటుకై భూసేకరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్టి.ఎస్.చేతన్అన్నారు. గురువారం కలెక్టరేట్లో మినీ కో కాన్ఫరెన్స్ హాల్ నందు సోలార్ పవర్ ప్రాజెక్టులపై జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్

మిగతా 2లో

## చేనేత వర్గాలకు టీడీపీ అండగా

### చేనేత దినోత్సవంలో ప్రభుత్వ విప్ కాలవ



**రాయదుర్గం ఆగస్టు 7 మనంన్యూస్ :** ఏ కష్టమొచ్చినా చేనేత కార్మికులకు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అండగా ఉంటారని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. చేనేతదినోత్సవం సందర్భంగా రాయదుర్గం పట్టణం 29వ వార్డులో చేనేతలతో



మిగతా 2లో

## రైతులకు మెరుగైన సేవలు అందించండి

అనంతపురం రూరల్ మండల పరిధిలోని రాచానపల్లి, చియ్యేడు, ఆత్మకూరు మండల పరిధిలోని ముట్టాల సంఘాలకు సంబంధించి నూతన కమిటీని ఎంపిక చేశారు. రాచానపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడిగా కలిమిశెట్టి రఘు, సభ్యులుగా చిన్నంపల్లి ఎమ్.శ్రీనివాసులు, కొడిమికి బండి నారాయణని ఎంపిక చేశారు. చియ్యేడు అధ్యక్షుడిగా బోయ లక్ష్మీనారాయణ, సభ్యులుగా ఆకుతోటపల్లి సాకే శ్రీరాములు, పూలకుంట సుధాకర్ రెడ్డి, ముట్టాల అధ్యక్షులుగా బోయ గంతి లింగన్న, సభ్యులుగా సిద్ధరాంపురం కురుబ నారాయణప్ప ఎంపికయ్యారు. ఎమ్మెల్యే పరిటాల సునీతను రెండు మండలాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు మేలు చేసే విధంగా మీకు మంచి పదవులు వచ్చాయని... దీనిని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. రైతులకు తక్కువ వడ్డీ రేట్లకు రుణాలు ఇవ్వడం, వ్యవసాయ ఇన్ పుట్ సబ్సిడీలను అందించడం, మార్కెటింగ్ సౌకర్యాలను కల్పించడం వంటి సేవలను మెరుగ్గా అందించాలన్నారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లాలన్నారు.



## గ్రామ సభలు నిర్వహించి భూసేకరణ వేగవంతం చేయండి

మాట్లాడుతూ భూసేకరణ ప్రక్రియలో భాగంగా సంబంధిత గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి, ప్రజల అభిప్రాయాలను పొందిన తర్వాత సమగ్ర నివేదికలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ అధికారులు, నెడ్‌క్యాప్ అధికారులు, వివిధ సోలార్ పవర్ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గాల స్థాయిలో ఎంఎస్ఎంఈ పార్కులు పూర్తి కావాలి

పరిశ్రమల శాఖ కార్యదర్శి డా.ఎన్. యువరాజ్,ఐటి శాఖ కార్యదర్శి కె.భాస్కర్,ఆర్థిక శాఖ కార్యదర్శి వినయ్ చంద్,ఏపిఐఐసి ఎండి అభిషిక్త్ కిషోర్,సిఇఓ ఎంఎస్ఎంఇ విశ్వ,ప్రణాళికా శాఖ జెఎస్ అనంత శంకర్ తదితరులతో కలిసి పాల్గొని జిల్లా కలెక్టర్లతో వర్చువల్ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేయగా అనంతపురము జిల్లా కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్ నుండి జిల్లా ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, సిపిఓ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమా మహేశ్వరమ్మ, డిఎంహెచ్ఓ ఈ.బి దేవి, డిఆర్డిఎ పిడి తదితర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత వర్గాలకు టీడీపీ అండగా

కలిసి కేక్ కటింగ్ నిర్వహించారు.. చేనేత కార్మికుల్లో మెజారిటీ నూటికి 90 శాతం మంది తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలుస్తున్నారన్నారు. చేనేత దినోత్సవం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన రాయితీలను, సౌకర్యాలను కార్మికులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చేనేత మగ్గాల వారికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేయడంతో పాటు స్విఫ్ట్ బండకు నీధులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇదే కాకుండా కార్మికులకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేదోడు వాదోడుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ చేనేత డైరెక్టర్ టంకశాల హనుమంతు, రాష్ట్ర పద్మశాలి డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం ,కౌన్సిలర్ బుళ్లారి జ్యోతి, బుదురు తిప్పెస్వమి లు పాల్గొన్నారు.



# చేనేత రంగాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం



కింద అర్హులైన అర్హులకు 25 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు అందిస్తోందని తెలిపారు. పెన్షన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నా క్యాంటీన్ లాంటి పథకాలకు ప్రజలు నేరుగా లాభం చేకూర్చుతున్నాయని వారు వివరించారు. అంతేకాకుండా 200 యూనిట్లు విద్యుత్తును కూడా ఉచితంగా అందిస్తోందని తెలిపారు. అలాగే జీఎస్టీ భారము నుంచి చేనేతలను విముక్తి చేయాలని నిర్ణయించి ఐదు శాతం జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. త్వరలో మార్కెట్ యార్డులో పది ఎకరాల స్థలాన్ని గుర్తించి మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం పరిటాల శ్రీరామ్, చిలక మధుసూదన్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రతి చేనేత కార్మికునికి నేతన్న నేస్తం పథకం 25 వేల రూపాయలు సహాయమును ప్రభుత్వం త్వరలో అందిస్తోందని తెలిపారు. ఉచిత విద్యుత్తు కూడా ఒక వరంలాగా మారిందని తెలిపారు. ప్రస్తుతం 10,000 మందిని చేనేత కార్మికులను అర్హులుగా గుర్తించడం జరిగిందన్నారు. చేనేత కార్మికుల సమస్యలను వినేందుకు ఎన్డీఏ ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం చేనేత అభివృద్ధికి ఎప్పుడూ కూడా కట్టుబడి ఉంటుందని తెలిపారు. అదేవిధంగా చేనేత డిజైనింగ్ నందు జాతీయ అవార్డు అందుకున్న డిజైనర్ జుజారు నాగరాజును మంత్రి, పరిటాల శ్రీరామ్, చిలక మధుసూదన్ రెడ్డి, కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. కలెక్టర్ చేతను మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం తర్వాత చేనేత రంగం అత్యధిక జనాభాకు ఉపాధి కల్పిస్తూ దేశంలోనే మొత్తం వస్త్ర ఉత్పత్తిలో 19 శాతము భాగస్వామ్యం కలిగి ఉన్నదని తెలిపారు. ప్రపంచం అన్ని రంగాలలో వేగంగా మారుతున్న నేపథ్యంలో చేనేత రంగం కూడా సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ముందుకు సాగాల్సి అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. చేనేత పరిశ్రమలు నమ్ముకున్న చేనేత కార్మికుల్ని తప్పకుండా ప్రభుత్వం ఆదుకునేలా చర్యలు తీసుకుంటుందని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ అడిషనల్ డైరెక్టర్ మురళీకృష్ణ, జాయింట్ డైరెక్టర్ కన్నబాబు, ఆర్డీవో మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, బీసీ సంక్షేమ రాష్ట్ర అధ్యక్షురాలు సంకారపు జయ శ్రీ, ఎన్డీఏ కూటమి నాయకులు పరిచే సుధాకర్, కాటమయ్య, జింక చంద్రశేఖర్, జింక రామాంజనేయులు, సందా రాఘవ, సా కే ఓబులేసు, పోతుకుంట రాజు, పలువురు చేనేత ప్రముఖులు, అధిక సంఖ్యలో చేనేత కార్మికులు ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మవరంలో హ్యాండ్‌లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేయాలి

### కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌కు ఏపీ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ లేఖ

**అనంతపురం. ఆగస్టు 07**
**మనం న్యూస్ ప్రతినిధి:**

పట్టు, చేనేత పరిశ్రమలకు ప్రసిద్ధి గాంచిన ధర్మవరంలో చేనేత క్లస్టర్ ను ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ కేంద్ర జవుళి, చేనేత శాఖల మంత్రి గిరిరాజ్ సింగ్ కు లేఖ రాశారు. ధర్మవరం హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటులో 80 శాతం మేర నిధులు కేంద్రం భరిస్తే, మిగిలిన 20 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వంభరిస్తుందని లేఖలో ఆయన పేర్కొన్నారు. ధర్మవరం చేనేత కళాకారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు హ్యాండ్‌లూమ్ క్లస్టర్ ఏర్పాటు ఎంతో అవసరమన్నారు. చేనేత రంగానికి, పట్టు చీరల ఉత్పత్తికిప్రసిద్ధి గాంచిన ధర్మవరంలో "హ్యాండ్లూమ్ క్లస్టర్" ఏర్పాటుకు సత్వర చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ తన లేఖలో కోరారు. దీనికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికనుతనలేఖతోజతపర్చారు.దానిని పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని కేంద్ర మంత్రిని కోరారు. రు.30 కోట్ల అంచనా వ్యయంతో డీపీఆర్ సిద్ధం చేసి కేంద్రానికి పంపారు. ధర్మవరం హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటులో 80 శాతం మేర నిధులు కేంద్రం భరిస్తే, మిగిలిన 20 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని లేఖలో వివరించారు. యాంత్రిక యుగంలో పవర్‌లూమ్స్ విపరీతంగా పెరిగిపోతుండటంతో ధర్మవరం సంప్రదాయ పట్టు చీరల తయారీ రంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటుందన్నారు. దీంతో ఈ రంగంపై ఆధారపడిన వారి ఆదాయం గణనీయంగా తగ్గిపోతుందని తెలిపారు. చేనేతలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సవాళ్ల ఊబిలో చిక్కుకున్న ధర్మవరం చేనేత, పట్టు చీరల ఉత్పత్తి రంగాన్ని గాడిలో పెట్టేందుకు పలు ప్రతిపాదనలు కేంద్రానికి పంపారు.సత్యసాయి జిల్లా వ్యాప్తంగా దాదాపు 28,500 కుటుంబాలు, ప్రత్యేకంగా ధర్మవరం ప్రాంతంలో 12,800 కుటుంబాలు ఈ



రంగంపై ఆధారపడి మనుగడ సాగిస్తున్నాయన్నారు.చేనేతకార్మికులకుటుంబాలను ఆర్థికంగా ఆదుకుని వారి జీవితాలను చక్కదిద్దేందుకు ఈ రంగంలోతగిన పోటీ తత్వాన్ని ప్రోత్సహించేందుకు తాను ప్రతిపాదించిన చర్యలు ఉపయోగపడతాయని మంత్రి తన లేఖలో పేర్కొన్నారు. ప్రతిపాదిత హ్యాండ్లూమ్ క్లస్టర్ తో అనేక ప్రయోజనాలు ఉన్నాయని ఈ డీపీఆర్‌ను పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టాలని కేంద్ర మంత్రికి మంత్రి సత్యకుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

## అనంతపురము ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన అసిస్టెంట్ కలెక్టర్



**అనంతపురము, ఆగస్ట్ 07**
**మనం న్యూస్ ప్రతినిధి :**

అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిని గురువారం అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్వజన ఆస్పత్రి సిబ్బంది, వసతులు, మౌలిక సదుపాయాల కొరత ఇతర అంశాలకు చెందిన నివేదిక మూడు రోజుల్లోపు సమర్పించాలని వైద్యాధికారులను ఆదేశించారు.సర్వజన ఆస్పత్రిలో పలు వార్డులు, బాత్రూమ్ లు, ల్యాబ్ లు, తదితర అంశాలను నిశితంగా పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నాయని ఆరా తీశారు. ఈ సందర్భంగా పలువురు చికిత్స పొందుతున్న రోగులు వైద్య సేవలు బాగా అందుతున్నాయని తెలిపారు. వైద్యాధికారులు జగన్నాథ్, అరుణ, రామ్మోహన్ లను మూడు రోజుల్లోపు మౌలిక సదుపాయాలు, సిబ్బంది కొరత, ఏఎన్ఎం తదితర అంశాలపై నివేదిక సమర్పించాలని అసిస్టెంట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరిం టెండెంట్ మేడా ఆత్మారాం, సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యలో ప్రతిభ చూపిన పోలీసు సిబ్బంది పిల్లలను సత్కరించిన జిల్లా ఎస్పీ

తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తెరిగి అభివృద్ధికి బాటలు వేసుకోవాలి. సమాజంలో ఇతర పిల్లలకు ఏమాత్రం తీసిపోని విధంగా పోలీసు పిల్లలు ఎదగాలి. నైపుణ్యాలు, పరిజ్ఞానాన్ని పెంపొందించుని ఇష్టంతోనే ఏ రంగంలోనైనా రాణించాలి. ఏరంగంలో రాణించాలన్నా చదువులు ముఖ్యం. తల్లిదండ్రులు ఎల్లప్పుడూ పిల్లల పట్ల బాధ్యతతో ఉండటంతో పాటు త్యాగాలు కూడా చేస్తున్నారు. ఎంత ఉన్నత హోదాలు, స్థాయిలకు వెళ్లినా... ఖండాలు దాటినా తల్లిదండ్రులనుమరవకండి.శేషజీవితంలో తల్లిదండ్రులను బాగా చూసుకోండి. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి,సిఐలుధరణికిశోర్,దేవానంద్,వంశీకృష్ణ,హరినాథ్ , ఆర్ఐలు



మధు, పవన్ కుమార్, రాముడు, ఎస్పీ సిసి ఆంజనేయప్రసాద్ , జిల్లా పోలీసు కార్యాలయం బి సూపరింటెండెంట్ ప్రసాద్, ఆర్ ఎస్ ఐ బాబ్జాన్ , పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ రాష్ట్ర సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, జిల్లా కమిటీ సభ్యులు గాండ్ల హరినాథ్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాసుల నాయుడు, లక్ష్మినారాయణ, జి.టి సరోజ, పోలీసు పిల్లలు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# చినుకు పడితే ఆ వీధులు చిత్తడే..

**▪ చిన్నపాటి వర్షానికే చెరువులను తలపిస్తున్న వీధులు ▪ పట్టించుకునే నాధుడే కరువాయా..!**



**నల్లచెరువు ఆగస్ట్ 07 మనంన్యూస్ :** చినుకు పడితే చిత్తడిగా మారి చెరువులను తలపించేలా మండల కేంద్రం నల్లచెరువులో పలు వీధులు దర్శనమిస్తున్నాయి.దీంతో వీధులలోని ప్రజలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం.ఈ వీధులను పట్టించుకునే నాధుడే కరువయ్యారని వీధులలోని ప్రజలు అధికారులు,ప్రజాప్రతినిధులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.మండల కేంద్రంలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు,బీసీ కాలనీలో పలు వీధులు,పంచాయతీ కార్యాలయం వీధుల పరిస్థితి మరి అద్వానంగా తయారయింది.వర్షం పడితే అటువైపు వెళ్లాలంటే బురదలో నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి.గత ప్రభుత్వంలో పాలకుల దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ వారు పట్టించుకున్న పాపాన పోలేదని వీధులలోని ప్రజలు వాపోతున్నారు.కొద్దిపాటి వర్షానికే వీధులు మొత్తం జలమయమై చెరువులను తలపిస్తూ ఉంటున్నాయని దీంతో ఇళ్లల్లోకి వెళ్లాలన్నా,ఇంటి నుండి బయటకు రావాలన్నా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వర్షపు నీరు వీధులలో నిల్వ ఉండిపోవడంతో వాటిపై వాలే దోమల కారణంగా అనేక అంటువ్యాధుల బారిన పడుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రహదారి లోనీ గోతులలో నీరు నిల్వ ఉండటంతో గోతులు కనిపించక గోతులలో పడి గాయాల పాలు అవ్వాల్సిన పరిస్థితి దాపరిస్తోందని తీవ్ర ఆవేదన చెందుతున్నారు. పంచాయతీ కార్యాలయం వెనుక వీధిలో పరిస్థితి మరి అద్వానంగా తయారైందని వీధి ప్రజలు ఆవేదన చెందుతున్నారు.చిన్నపిల్లలను స్కూలుకు పంపడానికి కూడా దారి లేక తీవ్ర అవస్థలు పడుతున్నామని పాలకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిన్న తేలికపాటి వర్షానికి నీరు మొత్తం నిల్వ ఉండిపోయి మోకాళ్ళ లోతు నీటిలో నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి వస్తోందని తీవ్ర అగ్రహారం వ్యక్తం చేస్తున్నారు.గత ప్రభుత్వంలో అధికారులు,ప్రజాప్రతినిధులు రాజకీయ పార్టీలకు అనుకూలంగా ఉండే చోటు మాత్రమే అవసరం లేకపోయినా రోడ్లు వేసి అవసరం ఉన్నచోట వది లేసారని వాపోయారు.ప్రభుత్వాలు మారుతున్నాయి గానీతమగోడునుపట్టించుకునేనాధుడే కరువయ్యారని వీధుల ప్రజలు పాలకులపై అధికారులపై అసంతృప్తివ్యక్తంచేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని చూపాలని మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.



## ఘనంగా డాక్టర్ స్వామినాథన్ 100వ జయంతి

**నల్లచెరువు ఆగస్ట్ 07 మనం న్యూస్ :** హరిత విప్లవ పితామహుడు డాక్టర్ స్వామినాథన్ 100వ జయంతి వేడుకలను జిల్లా రైతు సంఘం సభ్యులు తిరుమల కొండ శ్రీరాములు ఆధ్వర్యంలో స్థానిక సిపిఎం కార్యాలయం నందు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామినాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ దేశ ఆహార భద్రతకు కీలకమైన వ్యవసాయ రంగాన్ని ప్రభావితం చేసిన వారిలో ప్రొఫెసర్ స్వామినాథన్ ప్రముఖుడన్నారు. జాతీయ రైతు కమిషన్ చైర్మన్‌గా స్వామినాథన్ వ్యవసాయ నివేదికలు ప్రభుత్వం ముందు ఉంచి రైతులకు అనేక రకాలుగా మంచి జరిగే విధంగా వ్యవహరించారన్నారు.బి.పి.పాల్, వెంకటాచలం, రామయ్య వంటి ప్రముఖ శాస్త్రవేత్తల వారసుడిగా స్వామినాథన్ దేశ ముఖ్య ఆహార పంటలైన



గోధుమ,వరి వంటి వ్యవసాయాలని మలుపు తిప్పారని కొనియాడారు.కార్యక్రమంలో నల్లచెరువు మండల రైతు సంఘం కార్యదర్శి వెంకటస్వామి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గోరంట్ల చౌడేశ్వరి కాలనీలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం వేడుకలు



**గోరంట్ల ఆగస్టు 7 మనంన్యూస్ :** గోరంట్ల పట్టణంలోని చౌడేశ్వరి కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న చౌడేశ్వరి దేవాలయం వద్ద జాతీయ చేనేత దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ నిమ్మలకిష్టప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప మాట్లాడుతూ... జాతీయ చేనేత దినోత్సవం రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఇంత పెద్ద ఎత్తున నిర్వహించడం చేనేత కుటుంబాలకు ప్రతి ఒక్క కార్మికులకి ఎంతో గర్వకారణమని ఈ సందర్భంగా కొనియాడుతూ నేత కార్మికులందరూ ఏకతాటిపై ఉండాలని ప్రతి ఒక్కరు నేతపని ద్వారా తమకుటుంబాలనుపోషిస్తూ ముందుకు సాగుతున్న ఇలాంటి కార్మికుల కష్టాలను మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుర్తించి వీరి కోసం చేనేత మగ్గాల కోసం 200 యూనిట్లు. కరెంటు మగ్గాల కోసం 500 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అమలుచేయడంపట్లసంతోషంవ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా గోరంట్ల మాజీ ఎంపీపీ నిమ్మలవిద్యాధరణిమాట్లాడుతూఆనాడు పాదయాత్రలోభాగంగాచేనేత కార్మికుల కోసం మీ అందరికీ ఉచిత విద్యుత్తు అందిస్తామని మాట ఇచ్చి నేడు అమలుచేయడంవలనఎందరోనేతన్నల కుటుంబాలలో వెలుగుని నింపారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న నేత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మార్కెట్ యార్డ్ డైరెక్టర్లుగా నలుగురికి సముచిత స్థానం కల్పించిన మాజీ మంత్రి,పల్లె

**ఓడిచెరువు, ఆగస్టు 07, మనంన్యూస్ :** పుట్టపర్తి నియోజకవర్గం కొత్త చెరువు మార్కెట్ యార్డ్ కమిటీలో ఓడి చెరువు మండలానికి చెందిన నలుగురు టిడిపి నాయకులకు డైరెక్టర్లుగా నియామకం అయ్యారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఓడి చెరువు మండలంకు సముచిత స్థానం కల్పించారు. కొత్తచెరువు మార్కెట్ యార్డ్ కు ఓ ప్రత్యేక స్థానం ఉంది. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి, ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికలలో టిడిపి అభ్యర్థుల గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషిచేసిన నాయకులకు కార్యకర్తలకు తన వంతు చేయూతనందించడంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ,పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తమదైన శైలిలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లను ఎంపిక చేశారు. ఓడి చెరువు మండలానికి సంబంధించి వేమారెడ్డి పల్లికి చెందిన స్వర్గీయ బుద్దుల పెద్ద శివారెడ్డి కోడలు బుద్దల గోపీనాథ్ రెడ్డి భార్య బుద్దల ప్రవీణ, గుడి చిరు మండల కేంద్రం చెందిన సీనియర్ నాయకులుమాజీమండలకో ఆప్షన్ సభ్యుడు టైలర్ నిజాం వలి, మండల కేంద్రానికి చెందిన సీనియర్ టిడిపి నాయకురాలు మస్తానమ్మ, మామిళ్ళ కుంట్ల పెళ్లికి చెందిన కంచి సురేష్ ను నియమిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఉత్తర్వులుజారీ చేశారు. తమపై ఎంతో నమ్మకం తోను విశ్వాసంతో తమకు మార్కెట్ యార్డ్ డైరెక్టర్లుగా ఎంపిక చేసిన, ఎమ్మెల్యే పల్లె సింధూర





రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి రుణపడి ఉంటామని ఈ సందర్భంగా వారు అన్నారు. భవిష్యత్తులో పార్టీ పట్ల అంకిత భావంతో నిబద్ధతను పనిచేస్తామనిఈసందర్భంగా వారు తెలిపారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సహకారాలతో మార్కెట్ యార్డ్ సంక్షేమం, అభివృద్ధి కి కృషి చేస్తామన్నారు. మాపై ఎంతో నమ్మకంతోను విశ్వాసంతోనుఈ పదవులు కేటాయించినందుకు మరొక మారు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరకు మాజీ మంత్రి పల్లెరఘునాథ్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామన్నారు.

## నీలకంతాపురంలో నూతనంగా నిర్మిస్తున్న కల్యాణ మండపంనకు నూతన ద్వారం ఏర్పాటుకు పూజ

**దేవస్థానములు కమిటీ చైర్మన్ రఘువీరారెడ్డి దంపతులు సునీత రఘువీర్‌లు**



**మడకశిర,ఆగస్టు 07,మనంన్యూస్:** నీలకంతాపురంలో నూతనంగా నిర్మిస్తున్న దేవస్థానములు అనుబంధ కల్యాణ మండపంనకు ప్రధాన ద్వారం ఏర్పాటుకుశ్రావణమాసంగురువారంశ్రీమతిసునీతరఘువీర్‌ప్రధాన ద్వారంనకు ప్రత్యేక పూజలు జరిపి గడపను నిలబెట్టారు. మహా మంగళ హారతి,తీర్థ ప్రసాదంపంచి పెట్టారు. నీలకంతాపురం దేవస్థానములకు అనుబంధ కళ్యాణ మండపం నిర్మాణం పనులు యుద్ధప్రాతిపదికన చకచకా జోరందుకున్న విషయంతెల్సిందే.కార్యక్రమంలోకాంగ్రెస్‌వర్కింగ్‌కమిటీ సభ్యులు రఘువీరారెడ్డికుటుంబసభ్యులు,కాంట్రాక్టర్ రంగనాథప్ప, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముట్టాల సొసైటీ చైర్మన్‌గా గంతి లింగన్న



**ఆత్మకూరు ఆగస్టు 7 మనంన్యూస్ :** ఆత్మకూరు మండలం ముట్టాల సొసైటీ అధ్యక్షునిగా ముట్టాలకు చెందిన గంతే లింగన్న ను ఎంపిక చేసినట్లు టిడిపి మండల కన్వీనర్ శ్రీనివాసులు తెలిపారు పి ఆలేరు సొసైటీ చైర్మన్ కృష్ణ మోహన్ చౌదరి మండల యూత్ అధ్యక్షుడు నరసింహా చౌదరి ఎన్నికైన గంతి లింగన్న సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు నాకు ఈ అవకాశం ఇచ్చిన శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ పరిటాల శ్రీరామ్ బాబు ధర్మవరపు బాలాజీకి రుణపడి ఉంటూ రైతులకు తమ వంతు సేవలు అందిస్తానని తెలిపారు

## సంతోషం వ్యక్తం చేస్తున్న నాయి బ్రాహ్మణులు



**ఆత్మకూరు ఆగస్టు 7 మనం న్యూస్ :** కూటమిప్రభుత్వం నాయి బ్రాహ్మణ షాపులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ కేటాయించడంపై నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు కూటమి ప్రభుత్వం నాయి బ్రాహ్మణ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ మాకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వడం అభినందనీయమని నాయి బ్రాహ్మణ సాధికారిక రాష్ట్ర కమిటీ సభ్యులు ఆనంద్ అన్నారు టిడిపి పార్టీకి వెన్నంటే ఉంటూ తమ వంతు సేవలు అందిస్తామని తెలిపారు

## కావేరమ్మ మృతికి నివాళులర్పించిన రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ వై పి రమేష్

**కళ్యాణదుర్గం ఆగస్టు 7 మనంన్యూస్ :** కళ్యాణదుర్గం మున్సిపాలిటీ దొడగట్ట గ్రామం నందు తెలుగుదేశం పార్టీ కార్యకర్త బోయ రామాంజనేయులు భార్య బోయ కావేరమ్మ ఇవాళ ఉదయం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మరణించిందివిషయంతెలియగానే ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సూచనలమేరకువాల్మీకికార్పొరేషన్ డైరెక్టర్ వై పి రమేష్ బాబు గవర్నమెంట్ హాస్పిటల్ నందు బాధితులను పరామర్శించి సంతాపం తెలియజేశారు వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా తోడుగా ఉంటుందని వారికి భరోసాఇవ్వడంజరిగింది అలాగే విద్యుత్ అధికారులతో మాట్లాడి సంఘటనపై వివరాలుతెలుసుకోన్నారు.విషయం ఎమ్మెల్యే సురేంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళి ప్రభుత్వంనుండిసాయం అందేలా చూస్తామని వారికి హామీ ఇవ్వడం జరిగింది




# చిత్రావతి నదీతీర ప్రాంతం సుందరీకరణ

■ జుయాలుకాస్ సంస్థ సుందరీకరణకు రూ. ఒక కోటి 20 లక్షలు వితరణ ■ జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్



**పుట్టపర్తి ఆగస్టు7 మనంన్యూస్ :** శ్రీ సత్య సాయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా చిత్రావతి నది తీర ప్రాంతం ను సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అన్నారు.గురువారం స్థానిక చిత్రావతి నది తీర ప్రాంతంలో సుందరీ కరణ చేపట్టుటకు శ్రీ సత్య సాయి ట్రస్ట్ చైర్మన్ రత్నాకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా పుట్టపర్తిలో పలు సుందరీకరణ పనులను చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగా చిత్రావతి నది తీర ప్రాంతంలో సుందరీ కరణ పనులకు భూమి పూజ చేయడం జరిగిందని అన్నారు. చిత్రావతి నదీ తీర ప్రాంతంలో పార్కును, జిమ్మును, ఫౌంటెన్, పగోడా తదితరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా జోయాలు కాస్ ఫౌండేషన్ వారు ఈ సుందరీకరణకు రూ.1 కోటి 20 లక్షలు వితరణ చేయడం అభినంద నీయమని అన్నారు.పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ...శ్రీ సత్య సాయి జయంతి ఉత్సవాల సందర్భంగా జుయాలుకాస్ ఫౌండేషన్ రూ.1 కోటి 20 లక్షల వితరణ చేయడం అభినందనీయమని అన్నారు. చిత్రావతి నది తీర ప్రాంతంలో ఒక అందమైన పార్కును, జిమ్, పగోడాను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా భూమి పూజ చేయడం జరిగిందని రెండు నెలలలో పూర్తి అవుతుందని చెప్పారు. జోయాలుకాస్ ఫౌండేషన్ వారు ఇస్తున్న ఒక కానుకని చెప్పవచ్చునని అన్నారు. అడగంగానే జుయాలుకాస్ ఫౌండేషన్ వారు వితరణ చేయడం అభినందనీయమని వారికి అభినందనలు తెలిపారు. ఇలా మరిన్ని కార్యక్రమాల్లో జోయాలుకాస్ ఫౌండేషన్ వారు పాల్గొని సహాయ సహకార అలంబించాలని భవిష్యత్తులో అంచలంచలుగా జుయాలుకాస్ ఫౌండేషన్ ఎదగాలని అన్నారు.మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ సత్య సాయి



ఆశీస్సులు ప్రతి ఒక్కరికి అందాలని అదేవిధంగా చిత్రావతి నది తీర ప్రాంతంలో సుందరీకరణకు రూ.1కోటి 20 లక్షలు వితరణ చేసిన జుయాలు కాస్ ఫౌండేషన్కు ఆశీస్సులు అందాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. సుందరీకరణలో భాగంగా చిత్రావతి నది తీర ప్రాంతంలో ఆహ్లాద కరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడానికి సుందరమైన పార్కు, జిమ్ము, వాకింగ్ ట్రాక్, పగోడా తదితరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ పని వచ్చే రెండు నెలల్లో పూర్తి అవుతుందని అన్నారు. జుయా లుకాస్ ఫౌండేషన్ వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, ఇరిగేషన్ ఏఈ సుధాకర్ రాజు, ఏఈఈ జానకి బాయ్, టిడిపి నేతలు ఆదినారాయణ, బాలాజీ, జుయా లుకాస్ ఫౌండేషన్ ప్రతినిధులు జోయో మ్యాథ్యూస్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మరూరులో 'మీ సమస్య.. మా బాధ్యత'



**రాప్తాడు, ఆగస్టు7,మనంన్యూస్:** రాప్తాడు మండలంలోని మరూరు గ్రామం లో ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరపు మురళి ఆదేశాలతో మం డల తెలుగుదేశం పార్టీ నాయకులు 'మీ సమస్య... మా బాధ్యత' సమావేశం నిర్వహించారు. సమావేశంలో స్థానికులు ఇచ్చిన అర్జీలను వెంటనే పరి ష్కరించి న్యాయం చేస్తామని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కొండప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, గంగులకుంట రమణ,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కృష్ణయ్య, సింగల్ విండో అధ్యక్షులు మారూరు గోపాల్, క్లస్టర్లు రాము, నారాయణ స్వామి, బీసీ సెల్ అధ్యక్షులు కుళ్లాయప్ప, వడ్లమూడి కేశవ, మేనక, గంజి నరేష్,డీలర్లు నారాయణస్వామి, నాగరాజు,ఫీల్డ్ అసిస్టెంట్ కదిరప్ప,వెంకటేష్,సూరి, మహేష్, ఉమాపతి, నాగానంద, వెంకట రాముడు,చెంద్రాయుడు పాల్గొన్నారు.

# సమాజ సేవలో మేము సైతం



**బళ్లారి, ఆగస్టు, 07, మనం ప్రతినిధి :** నగరంలోని, సమాజ సేవ రియల్ ఎస్టేట్ రంగాలలో విశేష సేవలు అందిస్తున్న, జీకే ఫౌండేషన్ మరియు జీకే డెవలపర్స్ వ్యవస్థాపకుడు, జీకే స్వామి( విజయ్) గురువారం నాడు తమ కార్యాలయంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా విభాగం అధ్యక్షుడు వెంకటేష్ కు 60 వేల రూపాయల చెక్కును పంపిణీ చేశారు. 2025 గణేష్ ఉత్సవాలను వేడుకలుగా ఆచరించేందుకు తనవంతులో భాగంగా ఈ విరాళం అందజేస్తున్నట్లు జీకే స్వామి వెల్లడించారు. సమాజ సేవ ల కోసం తాను ఎప్పుడూ ముందు ఉంటానని, దేశంలో సుభిక్ష వర్షాలు కురిసి కర్షకులు కార్మికులు, ప్రతి ఒక్కరు సుఖంగా జీవించాలంటే భగవంతుడి అనుగ్రహం ఎంతో అవసరమని విశ్వహిందూ పరిషత్ ప్రతి ఏటా గణేష్ జయంతిని ఎంతో వేడుకలుగా జరపడాన్ని గమనించిన తాను ఈ సంవత్సరం 60,000 విరాళాన్ని అందిస్తున్నట్టు వివరించారు. జీకే ఫౌండేషన్ ఇప్పటికే బళ్ళారి ప్రాంతాలలోపలుసామాజికకార్యక్రమాలను చేపట్టడంతో పాటు పేద నిరుపేద కుటుంబాలకు చేదోడు వాదోడుగా నిలుస్తోందన్నారు. ఈ సందర్భంగా జీకే ఫౌండేషన్ సిబ్బంది మరియు విశ్వహిందూ పరిషత్ పదాధికారులు జీకే ఫౌండేషన్ అధ్యక్షుడు జీకే స్వామిని అభినందనలతో ముంచెత్తారు.

# అమరాపురంలో ఘనంగా అంతర్జాతీయ తల్లిపాలు వారోత్సవాలు

– గుడిబండ సీడీపీఓ గంగరత్న

**అమరాపురం,ఆగస్టు 07,మనం న్యూస్:** మండల కేంద్రమైన అమరాపురం పట్టణంలోని ఆర్‌డిటి కమ్యూనిటీ భవనం నందు గురువారం అంతర్జాతీయ తల్లీ పలు వారోత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు గుడిబండ ఐసిడి ఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ గంగరత్న తెలిపారు.మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం ద్వారా దివ్య ఔషధంగా పనిచేస్తుందన్నారు. బాలింతలు, గర్భవతులు,కిషోర్‌బాలికలుప్రతిరోజుపౌష్టికాహారం తప్పక తీసుకోవాలన్నారు. ఆకుకూరలు, పండ్లు, తాజా కూరగాయలు తినడం ద్వారా పుట్టబోయే బిడ్డకు మంచి తెలివి తేటలు వస్తాయని ఆమె వివరించారు.అదేవిదంగా బాల్య వివాహాలు నిర్మూలనకు ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా పాటు పాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.బాల్య వివాహాలు వల్ల కలిగే కష్ట,నష్టాలను ఆమె స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజర్ సన్నక్క, అంగన్వాడీ కార్యకర్తలు జ్యోతి, లీలావతి, రాజమ్మ, రేణుకమ్మ, ఆర్. నాగమణి, కళావతి, జగదాంబ, మీనాక్షి, స్వయంప్రభ, పద్మావతి వీరాపురం లక్ష్మీదేవి, అగ్రహారం అనసూయ, అనసూయ, ఆశా వర్కర్లు మంజుల, ఉమాదేవి, తల్లులు,లబ్ధిదారులు పిల్లలు పాల్గొన్నారు.



# చేనేత రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలి

■ కేంద్ర బడ్జెట్లో చేనేతలకు 20వేల కోట్లు ప్రకటించండి ■ రిటైర్డ్ డీఎంఓ ఆప్కో అధ్యక్షులు ఏవి రమణ

**అనంతపురం, ఆగస్టు 07, మనంన్యూస్ :** 1985లో రూపొందించిన 11 రకాల వస్త్రాల చేనేత రిజర్వేషన్ చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని, ముల్లంగించిన వారిపై చట్టపరమైన చర్యలుతీసుకోవాలని, కేంద్ర బడ్జెట్లో దేశవ్యాప్తంగా ఉన్నచేనేతలకు20 వేల కోట్లు కేటాయించి చేనేతల అభివృద్ధికి పాటుపడాలని రిటైర్డ్ డీఎంఓ ఆప్కో అధ్యక్షులు ఏవి రమణ పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ డీఎంఓ ఆప్కో అధ్యక్షులు ఏవి రమణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వార్షిక బడ్జెట్ మొత్తం 46 లక్షల కోట్లు అయితే కేవలం చేనేతలకు 200 కోట్లు మాత్రమే కేటాయించడం దురదృష్టకరమన్నారు. దేశ వ్యాప్తంగా 45లక్షల మగ్గాలు ఉన్నట్లుగా కేంద్ర లెక్కలు చెబుతున్నా యని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తన బడ్జెట్లో 2500 కోట్ల రూపాయలు చేనేతలకు కేటాయిస్తే.. బీజేపీ ప్రభుత్వ ఎంపీలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను తప్పుపడుతూ.. బీజేపీ అధికారంలోకి వస్తే చేనేతలకు రూ.5వేల కోట్లు రూపాయలు కేటాయి స్తామన్నారు.కానీగత11సంవత్సరాలుగా పాలనలో కూడా బీజేపీ ప్రభుత్వం చేనేతలకు రూ.5వేల కోట్ల



రూపాయలు కూడా ప్రవేశపెట్టలేదన్నారు. కనుక వచ్చే కేంద్ర బడ్జెట్ లో చేనేతలకు 20వేల కోట్లు రూపాయలు కేటాయించి చేనేతలను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఈ సందర్భంగా తెలియ జేశారు. చేనేతల వినియోగించే చిలుపునూలు పైన ఐదు శాతం జీఎస్టీ విధిస్తున్నారని, సత్ఫలితంగా చేనేత వస్త్రాల ధరలు పెరిగిపోయి మార్కెట్ లో నిల్వ ఉండి పోతున్నాయన్నారు. జీఎస్టీ ని పూర్తిగా ఎత్తివేయాలని ఈ సందర్భంగా కోరారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 43 ప్రకారం ప్రభుత్వాలు కుటీర పరిశ్రమలను ప్రోత్సహించాలని, అందుకు విరుద్ధంగా పన్నులు విధించి దెబ్బతీస్తారా అని ప్రశ్నించారు. చేనేతకు వినియోగించే శిల్పనోలు ఉత్పత్తిని నూలు బిల్లులు తమ మొత్తం ఉత్పత్తిలో 50శాతం ఉత్పత్తి చేయాలను కచ్చితంగా అమలు చేయాలనికోరారు.అలాగే రాష్ట్రంలో గత ప్రభుత్వం ఇచ్చిన విధంగా నేతన్న నేస్తం పథకం కింద 24 వేల రూపాయలు సంవత్సరానికి అందించే పథకాన్ని కొనసాగించాలని తెలియజేశారు. చేనేతలకు రైతాంగానికి ఇచ్చిన విధంగానే రుణమాఫీ సౌకర్యం కల్పించి వారిని ఆత్మహత్యల నుండి, వడ్డీ వ్యాపారుల నుండి, దౌర్జన్యాల నుండి కాపాడాలని కోరారు. అలాగే చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వ బకాయిలను తక్షణమే చెల్లించాలని, కేంద్రంలో హ్యాండ్లూమ్ బోర్డును పునరుద్ధరించాలని, రాష్ట్ర వార్షిక బడ్జెట్ లో కనీసం చేనేతలకు 5000 కోట్లు కేటాయించాలని కోరారు. చేనేతలకు గ్రామీణ ప్రాంతంలో ఐదు సెంట్ల భూమిని కేటాయించి అందులో హౌస్ కం వర్క్ షెడ్యూల్ ప్రభుత్వం నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే నేతన్నలకు నెలకు సరిపడా నూనెను సబ్సిడీ రేటుకు అందించే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం అధ్యక్షులు, రిటైర్డ్ మున్సిపల్ ఏఈ ఆర్. మహదేవ ప్రసాద్, దేవాంగ సేవ సంఘం అధ్యక్షులు ఏ.కృష్ణమూర్తి, తొగట వీరసంక్షేమసంఘంఅధ్యక్షులు బండి శ్రీనివాసులు, తొగట వీర సంక్షేమ సంఘం అడ్వైజర్ ఆదినారాయణ, జిల్లా చేనేత కార్మికుల నాయకులు అంబికా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# "ప్రమాద నివారణకు పోలీసుల ముందస్తు చర్యలు"




**విడపనకల్లు ఆగష్టు 07 మనం న్యూస్ :** అనంతపురం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, గుం తకల్లు డిఎస్పి పర్యవేక్షణలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ చర్యల్లో భాగంగా ఉరవకొండ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నేతృత్వంలో విడపనకల్లు పోలీసులు జాతీయ రహదారి – 67 ( నెల్లూరు – అంకోలా ) పై పలు సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. విడపనకల్లు పోలీస్ స్టేషన్ పరిధి ప్రారం భం, ముగింపు ప్రాంతాల్లో రోడ్డు నిర్మాణంలో ఉన్నందున, వాహనదారులు నెమ్మదిగా వెళ్లాలని సూచించే హెచ్చరిక బోర్డులను ఎన్‌హెచ్ అధికారుల సహకారంతో ఏర్పాటు చేశారు. వీటితో పాటు, రోడ్డు మళ్లింపు ఉన్న చోట్ల డైవర్షన్ సైన్‌బోర్డులను, అలాగే ట్రాఫిక్ కానిస్టేబుల్ ఫోటో షీట్‌లను కూడా ఏర్పాటు చేశారు. ఈ చర్యల ద్వారా రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని, వాహనదా రులు మరింత అప్రమత్తంగా ఉంటారని పోలీసులు ఆశిస్తున్నారు. "ప్రజల ప్రాణాలు మాకు విలువైనవి. అప్రమత్తతే రక్షణ" అనే లక్ష్యంతో పోలీసులు ఈ చర్యలు చేపట్టారని, ఇకపై కూడా ట్రాఫిక్ భద్రత కోసం పలు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఖాజా హుస్సేన్ తెలిపారు.



# ఘనంగా 11వ జాతీయ చేనేత కార్మికుల దినోత్సవం



**నల్లచెరువు ఆగస్ట్ 07 మనంన్యూస్ :** మండల కేంద్రం నల్లచెరువులో గురువారం 11వ జాతీయ చేనేత కార్మికులు దినోత్సవాన్ని చేనేత కార్మికులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ కూడలి నుండి వీవర్స్ కాలనీ వరకు ర్యాలీ చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి చేనేతల జిల్లా ఉపాధ్యక్షుడు జక్కా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మండలంలో చేనేతలకు 136 చేనేత పరికరాలు మంజూరు అవుతున్నాయని తెలిపారు. అలాగే 36 వర్క్ షెడ్లు మంజూరు అయ్యాయని 160 కుటుంబాలకు ఉచిత విద్యుత్తు సరఫరా అందించంధం చాలా సంతోషకరమైన విషయం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు నల్లచెరువు మండలం చేనేతలు ఎప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. అనంతరం మండల చేనేత అధ్యక్షుడు చిప్పలమడుగు ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేనేతలకు ఎప్పుడు అండగా ఉంటారన్నారు. చేనేతల కష్టాలను చూసి 200 యూనిట్లు ఉచిత కరెంటు అందజేయడం చాలా సంతోషకరమైన విషయమని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల చేనేత ఉపాధ్యక్షుడు హైదర్ వలీ,తాలూకా అధ్యక్షుడు మీసాల వేణు, అల్లగుండు చంద్ర, వెంకటేశు, రామచంద్ర, చలమయ్య, వివర్స్ కాలనీ చేనేత కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# బొలెరో వాహనం లారీ ఢీ

– వ్యక్తి దుర్మరణం – నుజ్జు నుజ్జు అయిన బొలెరో వాహనం

**నల్లచెరువు ఆగస్ట్ 07 మనంన్యూస్** : బొలెరో వాహనం గ్యాస్ సిలిండర్లు తరలిస్తున్న లారీని ఎదురుగా వస్తూ అతివేగంగా ఢీకొనడంతో బొలెరో వాహనం నుజ్జునుజ్జవరంతో పాటు వాహనం డ్రైవర్ అక్కడికక్కడే దుర్మరణం చెందిన ఘటన మండల కేంద్రం నల్లచెరువు సంతతోపు వద్ద గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు 42వ జాతీయ నెంబర్ రహదారిపై మదనపల్లి వైపు నుండి కదిరి వైపుగా వెళ్తున్న బులోరా వాహనం కదిరి వైపు నుండి మదనపల్లి వైపుగా గ్యాస్ సిలిండర్లతో వెళు తున్న లారీని అతివేగంగా ఢీకొనడంతో ప్రమాదం జరిగిందన్నారు. ఈ ప్రమాదంలో బొలెరో వాహనం లోని డ్రైవర్ వరుణ్ కుమార్(32) అక్కడికక్కడే దుర్మరణం చెందినట్లు తెలిపారు. కర్ణాటక రాష్ట్రం, చిక్బల్లాపూర్ జిల్లా, శీక్లగుట్టా తాలూకా,డబుర్ హలీ గ్రామానికి చెందిన నాగరాజు, దేవమ్మ దంపతుల కుమారుడు వరుణ్ కుమార్ డ్రైవింగ్ చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుండేవాడు. డ్రైవర్‌గా బొలెరో వాహనంలో వెళ్తుండగా గురువారం తెల్లవారుజామున ప్రమాదవశాత్తు ఎదురుగా వస్తున్న హెచ్.పీ గ్యాస్ సిలిండర్లతో వెళుతున్న లారీని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు



కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పంచనామా నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేపట్టామని పోలీసులు పేర్కొన్నారు. బులోరా వాహనం గ్యాస్ సిలిండర్లతో వెళుతున్న లారీని ఢీకొనడంతో పొరపాటున గ్యాస్ సిలిండర్ లారీ బోల్తా పడి ఉంటే పెద్ద ప్రమాదమే జరిగేదని స్థానికులు భయాందోళనలు చెందారు.

# బాధ్యతలు స్వీకరించిన ఎస్‌పీఎస్ చైర్ పర్సన్ చెన్నమ్మ

ముఖ్య అతిథులుగా నియోజకవర్గ టీడీపీ నాయకులు



**చిలమత్తూరు, ఆగస్ట్ 7, మనంన్యూస్:** చిలమత్తూరు సహకార పరపతి నూతన కమిటీ సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవం గురువారం ఘనంగా చేశారు. అధ్యక్ష్యురాలుగా చెన్నమ్మ, వైస్ చైర్మన్ గా ఎస్వీ చంద్రారెడ్డి, డైరెక్టర్ గా సోమశేఖర్ లు తమ బాధ్యతలు స్వీకరించారు. స్థానిక సహకార సంఘం కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి రమేష్ కుమార్, టిడిపి జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, హిందూపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సిరివరం కిష్టప్ప ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ కష్టపడి పని చేసే వారికి ఎప్పటికైనా టిడిపిలో మంచి గుర్తింపు లభిస్తుందని, ఇందుకు వీరాపురం మాజీ సర్పంచ్ ఆర్ చెన్నమ్మను సింగిల్ విండో అధ్యక్షురాలుగా ఎంపిక చేయడమే ఉదాహరణ అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ సొసైటీ ద్వారా రైతులకు సేవ చేసేఅవకాశంసభ్యులకుకల్పించారని, సద్వినియో గంచేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్‌నాయకులునాగరాజు,ఎగువెంటి శ్రీనివా సులు, మండల కో ఆర్డినేటర్ రంగారెడ్డి, నియోజక వర్గ రైతు సంఘం అధ్యక్షుడు తిప్పారెడ్డి, మాజీ జడ్పీటీసీలు ఆదినారాయణప్ప, రామాం జనమ్మ, వివిధకార్పొరేషన్లరాష్ట్ర డైరెక్టర్లు బేవినన హళ్లి ఆనంద్, పరిమళ, బేకరీ గంగాధర్, హాస్పిటల్ కమిటీ సభ్యురాలు శ్రీదేవి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు వెంకటలక్ష్మి, శ్రీనివాసరెడ్డి, రఫిక్, మాజీ మండల కన్వీనర్లు జయప్ప, మారుతి ప్రసాద్, గౌరీ శంకర్, నందీశప్ప, మాజీ ఎంపీపీలు అంజినప్ప, ఆనంద్, నాయకులు లక్ష్మీనారాయణ యాదవ్, బయపరెడ్డి, వేమ నారాయణ, వాల్మీకి సంఘం నేతలు వైటిపి సీన,ఆకుల సూరి, లోకేష్, చిన్నప్ప ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ జయరాం లతోపాటు పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.



# ప్యాదిండి గ్రామంలో మీ సమస్య ,నా బాధ్యత కార్యక్రమం



**చెన్నేకొత్తపల్లి ఆగస్టు 7 మనం న్యూస్ :** రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ ఆదేశాలతో మండలంలోని ప్యాదిండి గ్రామంలో ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా మండల అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి గురువారం మీ సమస్య ,మా బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వినూత్న కార్యక్రమం రాప్తాడు నియోజకవర్గం పరిటాల సునీతమ్మ, ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఈ కార్యక్రమం చేపడుతూ మండలంలోని ప్యాదిండి గ్రామం నందు గురు వారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎల్ నారాయణ చౌదరి సూచనలతో మీ సమస్య, మా బాధ్యత కార్యక్రమం శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన వచ్చి సామాన్య ప్రజలు ఈ గ్రీవెల్స్ ను వినియోగిం చుకొని తమ సమస్యలను అధికారులకు ప్రజా ప్రతినిధులకు విన్నవించారు. అధికారులు అర్జీదారు లతో మాట్లాడుతూ.. తమ సమస్యలను పరిష్కారం చేస్తా





మని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్‌ఓసురేష్ బాబు, మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి, సత్యసాయి జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి రామసుబ్బమ్మ, మాజీ ఎంపిపి అంకే అమరేంద్ర ,సింగిల్ విండో అధ్యక్షుడు నరసింహులు, ఈడిగ చెన్నకేశవ గౌడ్,ఈ ఓ ఆర్ డి అశోక్ నాయక్, ఏవో మురళీకృష్ణ, ఏపీఓ జయమ్మ, డీలర్ల సంఘం అధ్యక్షులు మల్లికార్జున, మాడెం సూర్యనారాయణ రెడ్డి,ఫీల్డ్‌అసిస్టెంట్‌మోహన, చందమూరు ప్రభాకర్ జయరాం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సచివాలయ ,సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేద్దాం కుల మతాల అడ్డు గోడల్ని కూలుద్దాం



**హిందూపురం ఆగస్టు 07 (మనంన్యూస్):** హిందూపురం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో తబస్సుమ్ అనే ప్రసవానికి వచ్చి కాన్పు అయ్యి ఏ నెగిటివ్ రక్తం కోసం ఇబ్బంది పడుతుంటే అఖిల భారత ఫ్రీడం ఫైటర్ షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు కల్లూరు ఉమర్ ఫారూఖ్ ఖాన్ దాత బసవేశ్వర కాలనీకి చెందిన చంద్ర అనే యువకుడిని సంప్రదించి తబస్సుమ్ కు దాత చంద్ర ద్వారా రక్తం అందజేశారు ఈ కార్యక్రమంలో టిప్పు సుల్తాన్ రక్త దాన సంఘం అధ్యక్షుడు షేక్ షబ్బీర్. విశ్రాంత సబ్ ఇన్స్ పెక్టర్ ఇక్బాల్. తదితరులు పాల్గొన్నారు ఉమర్ ఫారూఖ్ ఖాన్ మాట్లాడుతూ అఖిల భారత ఫ్రీడం ఫైటర్ షహీద్ టిప్పు సుల్తాన్ మానవతా రక్తదాన సంఘం 25సంవత్సరాలు కుల మతాలకు అతీతంగా 2వేల మంది రక్తదాతల తో ఆంధ్రప్రదేశ్. కర్ణాటక. తెలంగాణా రాష్ట్రాలలో అత్యవసర, తలసీమియా, ప్రసవ శస్త్ర చికిత్సలకు అత్యవసర సమయాల్లో రక్తం అందజేస్తూ వసుధైక కుటుంబ నిర్మాణం కోసం ప్రయత్నం చేస్తోందని అన్నారు డ్యూటీ డాక్టర్ తో రక్తదాత చంద్ర కు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

# ప్రతిభ పురస్కారం అవార్డు



**బెలుగుప్పఆగస్టు 7 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా ఎస్పీ అయినటు వంటి జగదీష్‌చేతులు మీదుగా ప్రతిభా పురస్కారంఅవార్డుఅందుకున్న కానిస్టేబు ల్ రాము (ఏఆర్‌పిసి )కూతురు అయి నటువంటి భవ్య శరణ్యకు బంధువులు మిత్రులు మరియు శ్రేయోభిలాషులు అభినందనలు తెలపడం జరిగింది.

# నేటి నుంచి క్రికెట్ టోర్నీ ప్రారంభం



**మడకశిర,ఆగస్టు 07,మనంన్యూస్:** స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరిం చుకొని మడకశిర పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో శుక్రవారం నుండి మూడు రోజులపాటు లెదర్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహి స్తున్నట్లు అభిమన్యు స్పోర్ట్స్ అండ్ కల్చరల్ యూత్ అసోసియేషన్ ఆర్గనైజర్ నాగేంద్ర తెలిపారు. ఈసందర్భంగాఅయన మాట్లాడు తూ ఫైనల్ మ్యాచ్ 15వ తేదీన జరుగుతుందన్నారు. క్రీడల్లో గెలుపొందిన వారికి విన్నర్స్ జట్టుకు రూ 15వేలు, రన్నర్స్ జట్టుకు 10వేలు నగదుతో పాటుట్రోఫీలనుఎమ్మెల్యే,టీటీడీపాలకమండలిసభ్యులుఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిచేతులమీదుగాఅందజేస్తారని అయన తెలిపారు, ఈ అవ కాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా నాగేంద్ర కోరారు.

# స్వచ్ఛ మడకశిర నగరపంచాయతీగా తీర్చిదిద్దడమేప్రభుత్వ ధ్యేయం

స్వచ్ఛ కమిటీల ఏర్పాటుకు చర్యలు – కమిషనర్ పగడాల జగన్నాథ్



**మడకశిర,ఆగస్టు 07,మనం న్యూస్:** మడకశిర నగరపంచాయతీని స్వచ్ఛ పంచాయతీగా తీర్చి దిద్దడమే ప్రభుత్వ ధ్యేయమని స్థానిక కమిషనర్ పగడాల జగన్నాథ్ తెలిపారు. గురువారం తన కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడుతూ మడకశిర పట్టణ పరిధిలో ప్రతిఎలక్షన్‌వార్డునందు స్వచ్ఛ కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు అయన వెల్లడించారు. ప్రతి వార్డు నందు వార్డు కౌన్సిలర్ స్వచ్ఛ కమిటీకి చైర్మన్‌గా వ్యవహరిస్థారన్నారు. సచివాల యంనకు సంబంధించి ఇంజినీరింగ్, శానిటేషన్, మహిళా పోలీస్, ఏఎన్ఎం, శాఖల సెక్రెటరిలు, ఆర్పీలు స్వచ్ఛ అంబాసిడర్స్‌గా వ్యవహరించ నున్నారు. ప్రతి వీధి నుండి ఒక స్వచ్ఛ అంబాసిడర్‌ను ఏర్పాటు చేసి వారి ద్వారా వీధులలో పరిశు భ్రతప్లాస్టిక్‌నిషేధంతదితర అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుం దన్నారు. కావునపట్టణప్రజలు ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా సహకరించి స్వచ్ఛ మడకశిరకు తమ వంతు కృషి చేయాలని కమిషనర్ కోరారు.

## బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులకు ఘన వీడ్కోలు



**కనేకల్ ఆగస్టు 7 మనంన్యూస్ :** మండల పరిధిలోని పుల్లంపల్లి గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న జయరామ్ రెడ్డి బదిలీ అయ్యారు.ఈ నేపథ్యంలో గురువారం ఆ పాఠశాల కమిటీ చైర్మన్ హనుమంత్ రెడ్డి, వైస్ చైర్మన్ లక్ష్మి గ్రామ పెద్దలు ప్రభాకర్ రెడ్డి , స్టోర్ నాగరాజు, అంగన్వాడీ కార్యకర్త జ్యోతి, ఆ పాఠశాల వంట ఏజెన్సీ ఈరన్న ఆధ్వర్యంలో పూలమాలతో సాలవాతో సత్కరించి ఘన వీడుకోలు పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బదిలీ అనివార్యమే అని, ఉపాధ్యాయ జీవితంలో బదిలీలు సర్వసాధారణమేనని వారు ఎక్కడ పని చేసిన వారి సేవా జ్ఞాపకాలు మాత్రమే మదిలో శాశ్వతంగా నిలిచిపోతాయన్నారు. అలాంటి ఉపాధ్యాయులలో మన పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ ఇక్కడి పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఎన్నో విద్యాబుద్ధులు నేర్పి సమాజంలో పెద్దలపట్ల ఎలా క్రమశిక్షణతో మెలగాలో విద్యతోపాటు క్రమశిక్షణను కూడా నేర్పిన ఘనత ప్రధానోపాధ్యాయులు జయరామిరెడ్డికి దక్కుతుందని కొనియాడారు.

## ఉచిత గుండె వైద్య శిబిరం



**నల్లచెరువు ఆగస్ట్ 07 మనంన్యూస్** : శ్రీ వెంకటేశ్వర ఆర్ట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మదనపల్లి డాక్టర్ ఎస్ బాల కిషోర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని దామోదర్ వేరుశనగ మిల్లు గురువారం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఈసీజీ.జిఆర్‌పి ఎస్.,బి పి., గుండెనొప్పి,చాతి నొప్పి. గుండె దడ, ఆయాసం,కళ్ళు తిరగడం,గుండె మంట కలగడం,కాళ్లు వాపు,చెమటలు పట్టడం వంటి సమస్యలున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 250 మందికి వైద్య పరీక్షలునిర్వహించిరోగులకుపలుసూచనలు సలహాలు అందించారు. మండల కేంద్రంలోని నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆయా గ్రామస్తులు సద్వినియోగం చేసు కున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలకిషోర్ మాట్లాడుతూ మండల కేంద్రం లో వైద్య శిబిరం నిర్వహించడం ఎంతో సంతృప్తి ఇచ్చింద న్నారు. అధిక మంది వైద్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకు న్నందుకు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఉచితంగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు సేవ చేస్తున్న డాక్టర్ బాలకృష్ణ మండల ప్రజలు అభినందించారు.

## వైభవంగా ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు

**పెనుకొండ ఆగస్టు 7 మనంన్యూస్** : పట్టణ పరిధిలోని ప్రగతి, గ్లోబల్ జెన్ పాఠశాలలలో గురువారం ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలను ప్రగతి, గ్లోబల్ జెన్ పాఠశాలల కరస్పాండెంట్ యు శ్రీనివాసులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి భారతీయ హిందూ సంస్కృతిలో ముఖ్యమైన పండుగని, రాఖీ పౌర్ణమి అన్న -చెల్లెలు, అక్క-తమ్ముడు బంధాన్ని ప్రభావవంతంగా చూపించే పర్వదినమని,రాఖీ పౌర్ణమి లాంటి విశిష్ట పండుగలను పాఠశాలల్లో జరపడం వలన సౌభ్రాతృత్వం నెలకొల్పవచ్చునని,అన్నా చెల్లెలు మరియు అక్క తమ్ముళ్ల ప్రేమానురాగాలకు సూచన,రాఖీ అనగా రక్షణ అని తెలియజేశారు. అనంతరం విద్యార్థులు పరస్పరం రాఖీలు కట్టుకొని అన్నా -చెల్లెలు, అక్క-తమ్ముడు అనే భావనను చాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మరియు డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో వేలం ప్రక్రియ

రూ. 24.8 లక్షలకు టెంకాయల హక్కు సొంతం - మూడు హక్కుల వేలం వాయిదా



**ఉరవకొండ ఆగస్టు 07 మనంన్యూస్ :** శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానము, పెన్నహోబిలంలో గురువారం ఆలయ హక్కులపై వార్షిక వేలం కార్యక్రమం నిర్వహించారు.దేవస్థాన ఆదాయ వనరులలో భాగంగా వివిధ సేవలహక్కులకోసం భక్తులు డిపాజిట్లు చెల్లించి వేలంలో పాల్గొన్నారు. అయితే వేలంపాటల్లో, మూడు హక్కులకు సరైన ధర లభించకపోవడంతో వాటిని వాయిదా వేశారు. గతేడాది కంటే తక్కువ ధర రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.తలనీలాలు ప్రోగు చేసుకునే హక్కుకు 4 మంది భక్తులు డిపాజిట్ కట్టగా రూ. 11,00,000/- వద్ద పాట నిలిచినది. టెంకాయలు అమ్ముకొను హక్కు కోసం 8 మంది పోటీ పడగా, రూ. 24,80,000/-కి టి. ప్రసాద్ గారు (ప్రొద్దుటూరు) ఈ హక్కును పొందారు.అలాగే కొబ్బరి చిప్పలు సేకరించుకునే హక్కు కోసం 4 మంది డిపాజిట్లు కట్టగా, చిన్నమల్లి (చిన్నముష్టూరు) వారు రూ. 6,85,000/-కి పాట దక్కించుకున్నారు. ప్రోగు చేసిన తలనీలాల హక్కు రూ. 91,000/-కి ఓబులేష్ (పామిడి) గారికి దక్కింది.హక్కులోభాగంగాసుమారు 20 కిలోల తలనీలాలు సమర్పించబడినట్టు తెలుస్తోంది.పాత్ర సామానులు బాడుగకు ఇచ్చుకునే హక్కుకు 4 మంది డిపాజిట్ కట్టగా రూ. 2,30,000/- వద్ద పాట నిలిచింది. కలగలపు బియ్యం బేడలు అమ్ముకునే హక్కుకు కూడా 4 మంది పాల్గొనగా, 1కేజీకిరూ. 18/- వద్ద పాట నిలిచింది.గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది కొన్ని హక్కులకు సరైన పాట రాకపోవడం వల్ల వేలం నిలిపివేసి వాయిదా వేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఆలయ కార్య నిర్వాహణాధికారి యస్. రమేష్‌బాబు, పర్యవేక్షణాధికారిఅశ్వర్థప్పూరు పర్యవేక్షణలో, కార్యనిర్వాహణా ధికారి సుబ్రమణ్యం సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కోనాపురం మాజీ సర్పంచ్ పి. వెంకటేశులు, షెక్షానుపల్లి నరేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# వైసిపి బిసి నేతపై దాడిని ఖండిస్తూ నల్ల రిబ్బన్ ధరించి నిరసన



**హిందూపురం ఆగస్టు 07 మనంన్యూస్** : పులివెందుల జడ్పీటిసి ఉప ఎన్నికల ప్రచారంలో వైసీపీ సీనియర్ నాయకుడు, రమేష్ యాదవ్ పై టిడిపి నాయకులు చేసిన దాడిని ఖండిస్తూ హిందూపురం బీసీ సంఘాల నేతలు నల్ల రిబ్బన్ల ధరించి నిరసన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా ,తాలూకా వైసిపి బీసీ నేతలు హిందూపురం పట్టణంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ వినూత్న రీతిలో కూటమి నాయకులకు మంచి బుద్ధి ప్రసాదించాలని వినతి పత్రం సమర్పించారు,బీసీల ఐక్యత వర్ధిల్లాలి,బీసీ నేత రమేష్ యాదవ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు, రాష్ట్రంలోనే పులివెందుల నియోజకవర్గంలో వైఎస్ఆర్ కుటుంబానికి మంచి గుర్తింపు ఉందని ప్రధానంగా వైయస్సార్ అడ్డా అని బీసీ నేతలు పేర్కొన్నారు,ఇలాంటి తరుణంలో పులివెందల జడ్పీటిసి ఉప ఎన్నికల్లో ఓటమి పాలవుతామని ముందుగానే టిడిపి నాయకులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు, వైసీపీలో ప్రముఖ బీసీ నేత రమేష్ యాదవ్ తో పాటు మరికొందరిపై టిడిపి అల్లరి ముఖాలు దాడి చేయడం పద్ధతి కాదన్నారు , కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజా పరిపాలన ప్రక్కన పెట్టి రెడ్ బుక్ రాజ్యాంగంతో పరిపాలిస్తున్నారని విమర్శించారు ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు గడ్డం రామకృష్ణ, వైసీపీ కౌన్సిలర్ శివ, మండల్ వైసీపీ కన్వీనర్ సంతే బిదనూర్‌రాము,మహిళానాయకురాలునాగమణి,సర్పంచ్ ఆనంద్, నాయకులు వాల్మీకి లోకేష్, వరుణ్, సల్మాన్, మనోజ్ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ఆర్‌డిటీ సంస్థకు ఎఫ్‌సిఆర్‌ఏ మంజూరు చేయాలి

**అగళి, ఆగస్టు 07 మనంన్యూస్:** ఆర్‌డిటి స్వచ్ఛంద సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఫారిన్ కాంట్రిబ్యూషన్ రిజ్యూలేషన్ యాక్ట్ (ఎఫ్‌సిఆర్‌ఏ )ను మంజూరు చేయాలనీ ఆ సంస్థ లబ్ధిదారులు గురువారం మండల కేంద్రమైన అగళిలో ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు వారు తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ సుబ్బారావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో 63 మండలంలో దాదాపు 53 సంవత్సరాలనుండి ఎస్సి ఎస్టి బిసి బడుగు బలహీన వర్గాలకు నిరంతరంగా విద్య వైద్య ఆరోగ్యం,ఇంటి నిర్మాణాలు, బాత్రూమ్ నిర్మాణాలు,వ్యవసాయ రైతులకు డ్రిప్ ఇరిగేషన్ తదితర ఉద్యోగ ఉపాధి సేవలు చేస్తూ ఎంతో మంది నిరుపేదల జీవన ప్రమాణాలు మెరుగు పరిచిందన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాలనుండి ఎఫ్‌సిఆర్‌ఏను రెన్యూవల్ చేయకుండా బ్యాంకు ఖాతాలను సీజ్ చేయడంతో విదేశాలనుండి డబ్బులు రాలేదన్నారు. దీంతో ఎంతో మంది నిరుపేదలు




వీధిన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి ఎఫ్‌సిఆర్‌ఏ ను రెన్యూవల్ చేసి పేద ప్రజలను ఆదుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలోహనుమంతరాయప్ప,లక్ష్మమ్మ, మహాదేవమ్మ, నరసమ్మ, శివకుమార్ కాంతరాజు, మండలం లోని అన్ని గ్రామాల ఆర్ డి టి అభిమాన సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌డిటి ఆధ్వర్యంలో మడకశిర ఫుట్బాల్ అసోసియేషన్ వారిచే ఆధ్వర్యంలో ఫుట్బాల్ స్కూల్ టోర్నమెంట్

– ముఖ్యఅతిథిగా మడకశిర అర్బన్ సిఐ నగేష్ బాబు



**మడకశిర,ఆగస్టు 07,మనంన్యూస్:** ఆర్‌డిటి ఆధ్వర్యంలో మడకశిర పుట్ బాల్ అసోషియేషన్ ఆధ్వర్యంలో పుట్ బాల్ పాఠశాల టోర్నమెంట్ ఆటల పోటీలను గురువారం ఘనంగా నిర్వహించారు.మడకశిరలోనిప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన పుట్ బాల్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మడకశిర అర్బన్ సీఐ ఎస్.నగేష్ బాబు హాజరయ్యారు. ఆర్‌డిటి,మడకశిర పుట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థులకు పుట్ బాల్ ఆట లపోటీలు సందర్బంగా సీఐ నగేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడా ఆటల పోటీలు ఎంతో ముఖ్యమన్నారు. తద్వారా శారీరకంగా, మానసికంగా,దృఢంగా ఉండేందుకు దోహద పడుతాయిన్నారు. బాలికల విజేత జట్టు సిద్ధార్థ స్కూల్, రన్నర్స్‌గా ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థుల జట్టు,అదేవిదంగా బాలుర విజేత జట్టు సిద్ధార్థ స్కూల్,రన్నర్స్ జట్టుగా ప్రభుత్వ జిల్లా పరిషత్ జట్టు నిలిచాయి. విజేతలకు సీఐ నగేష్ బాబు చేతులమీదుగా షీల్డ్ మోడల్స్ ట్రోఫీలు బహు కరించి విద్యార్థులను ప్రోత్సాహించారు.ఈ కార్యక్రమంలో మడకశిరఫుట్బాల్ టోర్నమెంట్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ రవిశంకర్, నవీద్ , డాక్టర్ ఆంజనేయులు, నాగేంద్రలతో పాటు ఫిజికల్ డైరెక్టర్స్ మంజునాథ్, విజయ్ కుమారి, కోచ్‌లు బాలాజీ, జగదీష్ తదితరులు, విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## బీపీ మండల్ విగ్రహాలు ఏర్పాటు చేయాలి




**అనంతపురం, ఆగస్టు 7 మనంన్యూస్** : రాష్ట్రవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ల రూపకర్త బిపి మండల్ విగ్రహాల ఏర్పాటు చేయాలని బీసీ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీలకు 27శాతం రిజర్వేషన్లు కల్పించిన మహనీయులు అభినవ అంబేద్కర్ బిపి మండల్ ఆగస్టు 7న మండల్ కమిషన్ నివేదికను సమర్పించడం జరిగిందన్నారు. ఆగస్టు 7న మండల కమిషన్ డే గుర్తించబడ్డ ఈ తేదీని ఆ మహనీయునికి నివాళులర్పించి, అలాగే బీసీలకు కమిషన్‌లో ఉన్న ప్రతి ప్రాధమికను పూర్తిస్థాయిలో అమలుచేసి బీసీలకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. రిజర్వేషన్లు ఏర్పాటు అయినప్పటి నుంచి ఇప్పటి వరకు 25 శాతం రిజర్వేషన్ మాత్రమే అమలు అవుతున్నాయని, బీసీల జనాభా ప్రకారం 56 శాతం రిజర్వేషన్‌కల్పించాలనికేంద్ర,రాష్ట్రప్రభుత్వాలనుడిమాండ్‌చేశారు. అదేవిధంగా ప్రతి మండలంలోనూ బిపి మండల్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బిసి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు అశ్వర్థ, ఎస్‌విఎస్‌ఎఫ్ అధ్యక్షులుబీసీచక్రధర్,ఏపీ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్, బీసీ నాయకులు డీకే రామలింగ పార్థు, శివ, నరేష్, రాము పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన కంబదూరు హెడ్ కానిస్టేబుల్‌కు అంత్యక్రియలు

**ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ .. ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు**



**అనంతపురం క్రైమ్ ఆగస్టు 7 మనంన్యూస్** : అనారోగ్యంతో మృతి చెందిన కంబదూరు హెడ్ కానిస్టేబుల్ రమేష్ మృతదేహానికి ఈరోజు అనంతపురంలో అంత్యక్రియలు నిర్వహించారు. గత కొన్నాళ్లుగా ఇతను అనారోగ్యంతో బాధపడుతున్నాడు. నిన్న ఇతను అనంతపురంలో చనిపోయాడు. ఈ మృతదేహాన్ని స్థానిక కళ్యాణదుర్గం రోడ్డులోని ఆయన నివాసంలో సందర్శనార్థం ఉంచారు. ఈరోజు స్థానిక ఆరవ రోడ్డులోని శ్మశానవాటికలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ జగదీష్ రమేష్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన అంత్యక్రియల కోసం ప్రభుత్వం తరుపున ఎస్పీ ఒక లక్ష రూపాయలు మృతుడి భార్య రామలక్ష్మికి అందజేయించారు. ఈ అంత్యక్రియలు కార్యక్రమంలో కళ్యాణదుర్గం రూరల్ సి.ఐ నీలకంఠ, ఎస్సై లోకేష్, కంబదూరు ఏఎస్సై ఓబుళపతి, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, లక్ష్మినారాయణ, మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు, బ్యాచిమేట్లు, కంబదూరు పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విజయశ్రీ ఇంట సోమిశెట్టికి తేనేటి విందు

**అనంతపురం, ఆగస్టు 7 మనంన్యూస్ :** అనంతపురం నగర మాజీ కార్పొరే టర్, టీడీపీ నగర మహిళా అధ్యక్షురాలు విజయశ్రీ రెడ్డి, మాజీ యూనిట్ ఇన్‌ఛార్జ్ శ్రీనివాసరెడ్డి దంపతుల ఇంట తేనేటి విందుకు తెలుగుదేశం పార్టీ అనంతపురం పరిశీలకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం పార్టీ పటిష్టతపై వారు చర్చించారు. కార్యక్రమంలో బూత్ కన్వీనర్ రామాంజనేయులు, ఎల్బీనగర్ శీన, మెడికల్ బాబా, సురేష్, మహబూబ్‌బాషా, సంజీవ కుమార్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



## కొంకల్లు ఎస్ రాయపురం గ్రామాల్లో బాబు షూరిటీ మోసం గ్యారంటీకి అనూహ్య స్పందన

- కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజలకు వివరిద్దాం
- వైఎస్ఆర్‌సీపీ మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌళూరు మధు మతి రెడ్డి





**గుడిబండ,ఆగస్టు 07,మనంన్యూస్:** వైఎస్ఆర్సీపీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు జగనన్న సైనికులు చేపట్టిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమానికి అన్నివర్గాల ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుందని వైసీపీ మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి తెలిపారు. గుడిబండ మండలం కొంకల్లు, ఎస్ రాయపురం గ్రామాల్లో మండల కన్వీనర్ డిఎల్ యంజేరగౌడ్ ,జెసిఎస్ కన్వీనర్ వాల్మీకి శివకుమార్ ల ఆధ్వర్యంలో గురువారం బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిథు లుగా రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మధుమతిరెడ్డి, ఇంచార్జి ఈరలక్కప్పలు హాజరయ్యారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ కూటమి పార్టీలుఎన్నికల్లో ఎన్నో హామీలను కురిపించి,తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత సిఎం చంద్రబాబు ప్రజలకు చేస్తున్న మోసాలను జగనన్న సైనికులు ప్రజల్లోకి తీసుకెళ్లి బలంగా వివరించాల్సిన బాధ్యత వైసీపీ శ్రేణులుపై ఎంతైనా ఉందన్నారు. ప్రజా వ్యతిరేఖ విధానాలకు పాల్పడుతున్న కూటమి పాలన విధానాలకు వ్యతిరేఖంగా ప్రజలతో మమేకమై ప్రభుత్వంపై మరో పోరాటం చేసేందుకు జగనన్న ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని ఆమె వివరించారు.ఏపీలో ప్రభుత్వ పాలన గాలికి వదిలేసి,రాజకీయ కక్ష్య సాధింపు చర్యల్లో భాగంగా సిఎం చంద్రబాబు రెడ్ బుక్ రాజ్యాంగం అమలు పరుస్తూ వైసీపీ ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులపై తప్పుడు కేసులు బనాయించడమే తండ్రి కొడుకులు ద్యేయంగా పని చేస్తున్నారని ఆమె తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. కూటమి నాయకుల తాటాకు చెప్పుళ్లకు జగనన్న సైనికులు భయపడే ప్రసక్తే లేదన్నారు.ఈ సందర్బంగా క్యూఆర్ కోడ్ ఫ్లెక్సీని వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ప్రజా ప్రతినిధులు,పార్టీ ప్రతి నిధులు, నాయకులు, అభిమానులు ,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# నేమకల్లు పుణ్యక్షేత్రం సాక్షిగా వివక్షత..!

- ప్రజా ప్రతినిధులు.. అధికారుల అలసత్వానికి నిదర్శనం.? - రాజ్యాంగ హక్కుల రక్షణ సంస్థ వ్యవస్థాపకులు, న్యాయవాది వి వై మూర్తి ఆగ్రహం

**అనంతపురం క్రైమ్ ఆగస్టు 7 మనంన్యూస్:** బ్రిటిష్ పాలన అంతమై దేశాన్ని ప్రజాస్వామ్య దేశంగా వివక్షతకు, మత కలహాలు లేకుండా రాజ్యాంగ పరిధిలో సమాన హక్కులు చట్టాలను రూపొందించారు. కానీ అనంత జిల్లాలో బొమ్మనహాల్ మండలం, నేమకల్లు గ్రామంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం నేమకల్లు ఆంజనేయస్వామి వెలసిన గ్రామంలో వివక్షత, రాచరికం జీవంతో ఉందనే చెప్పవచ్చని ఆయన ఓ ప్రకటనలో అన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదరు నేమకల్లు గ్రామంలో బలహీన వర్గాలు, సామాన్య.. ఉన్నత వర్గాలు నివాసం ఉంటున్నారు. అయితే దేశంలో స్వేచ్ఛ సమానత్వం హక్కులను పరిగణించి దేశ ప్రధాత, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్మరించుకోవడం, పునికి పుచ్చుకోవడం అందరి బాధ్యతగా ప్రజలు



భావిస్తారు. అయినా నేమకల్లు ఆంజనేయస్వామి వెలసిన నేమకల్లు గ్రామంలో దళితవాడలో ఎవరికి సంబంధంలేని, స్వచ్ఛమైన ప్రభుత్వ స్థలం సర్వే నంబర్ 212లో అంబేద్కర్ స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలంటే అడుగడుగున స్థానిక గుర్తింపు కలిగిన సామాజిక వర్గం వారు ఆటంకాలు కల్పిస్తూ.. సదరు ప్రభుత్వ స్థలంలో చికెన్ సెంటర్, మరికొంత భాగం కబ్జా చేసి ఇంటి నిర్మాణాన్ని ఏర్పాటు చేశారని గ్రామ దళితులు, పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు.

ప్రజా ప్రతినిధులు.. అధికారుల అలసత్వానికి నిదర్శనం.?ఇదే విషయం పై స్థానిక నియోజకవర్గ ప్రజాప్రతినిధిని, సంబంధిత తహసిల్దార్ ను ఎన్నో మార్లు విన్నవించిన, వారు తూతూ మంత్రంగా స్పందిస్తూ.. ఒకరికొకరు కేవలం సదరు సమస్యను పరిష్కరించాలని, పరిష్కరిస్తామని మాటలకు, ఫోటోలకే పరిమితమయ్యారని గ్రామ దళితులు, పలువురు ఆశ్రయం వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనను చూస్తే ఎంతో ప్రసిద్ధిగాంచిన నెమకల్లు ఆంజనేయ స్వామి సాక్షిగా నెమకల్లు గ్రామంలో వివక్షత చూపడం పై వారు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ.. అంబేద్కర్ స్మారక చిహ్నాన్ని వెంటనే ఏర్పాటు చేయించాలని కోరారు. మరిన్ని వివరాలతో మరొకతనంతో పాఠకుల ముందుకు.

## అన్ని రంగాల్లోనూ.. బీసీలకు సముచిత న్యాయం జరగాలి




- 10వ జాతీయ ఓబీసీ మహాసభలో రమేష్‌గౌడ్ కీలక ప్రసంగం
- గోవా వేదికగా ఓబీసీ జాతీయ మహాసభ
- మహారాష్ట్ర,గోవా సీఎంలు, ఓబీసీ జాతీయ చైర్మన్ చేతుల మీదుగా సన్మానం

**అనంతపురం, ఆగస్టు 7 మనంన్యూస్** : జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగాల్లోనే కాకుండా రాజకీయాల్లోనూ బీసీలకు సముచిత రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. గోవా వేదికగా 10వ జాతీయ ఓబీసీ మహాసభ ఘనంగా జరిగింది. గోవాలోని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఈ మహాసభల్లో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, ఓబీసీ మహా సంఘ్ జాతీయ చైర్మన్ బాబాన్ రావ్ త్కెవాడే, జాతీయ కార్యదర్శి సచిన్ రాజుర్కర్, బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ సంఘం జనరల్ సెక్రటరీ నాగ మల్లేశ్వరరావులు ముఖ్య అథితులుగా పాల్గొన్నారు. ఏపీ నుంచి ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్ తో పాటు బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకర్ రావు, కార్యదర్శి సురేంద్ర కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, గోవా రాష్ట్రం ముఖ్యమంత్రి సావంత్, ఓబీసీ మహా సంఘ్ జాతీయ చ్కెర్మన్ బాబాన్‌రావ్ చేతుల మీదుగా రమేష్ గౌడ్‌కు సన్మానం జరిగింది. బీసీల హక్కుల కోసం ఆయన చేస్తున్న కృషిని వారు అభినందించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీలు దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. కానీ నేటికీ సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం, రాజకీయ ప్రాతినిధ్యం పోరాటాలు చేయాల్సి వస్తోందన్నారు. వ్యవసాయం నుంచి పరిశ్రమల దాకా, విద్యా రంగం నుంచి సేవా రంగం వరకు ప్రతి రంగంలోను బీసీలు దేశాభివృద్ధి కోసం పోరాడుతున్నారన్నారు. అయినా కొన్ని రంగాల్లో సరైన గుర్తింపు, న్యాయం దక్కడం లేదన్నారు. విద్య, ఉద్యోగాల్లో జనాభా ప్రకారం రిజర్వేషన్లు, జాతి ఆధారిత జనగణన, పథకాలు, రుణాలు, శిక్షణ వంటి వాటిలో ప్రధాన్యం ఉండాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విద్యా వృద్ధికి ప్రోత్సాహకాలు అందించాలన్నారు. పంచాయతీ నుంచి పార్లమెంట్ దాకా న్యాయమైన ప్రాతినిధ్యం ప్రతి పార్టీ కల్పించాలన్నారు. మా హక్కులు, మాకు న్యాయం కావాలని అడుగుతున్నామని రమేష్ గౌడ్ అన్నారు.సమానత్వంకోసంపోరాటం అనే లక్ష్యంతో కింది స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.



# అమరాపురంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీకి విశేష స్పందన

■ కూటమి ప్రభుత్వ మోసాలతో ప్రజలు కోపంతో ఉన్నారు ■ వైఎస్ఆర్సీపీ మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌళూరు మధు మతి రెడ్డి



**అమరాపురం,ఆగస్టు 07,మనంన్యూస్:** వైఎస్ఆర్సీపీ వ్యవస్థాపక అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు జగనన్న సైనికులు చేపట్టిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమానికి అన్నివర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని వైసీపీ మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి తెలిపారు. మండలకేంద్రమైన అమరాపురంలో స్థానిక సర్పంచ్,వైసీపీ సంయుక్త కార్యదర్శి ఎం.వాగేష్, మండల కన్వీనర్ త్రిలోక్ నాథ్ ల ఆధ్వర్యంలో గురువారం బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.పట్టణ సమీపంలోని శ్రీ అజ్జయ్యస్వామి దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపించి,మహా మంగళ హారతి,తీర్థ ప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మధుమతిరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి పార్టీలుఎన్నికల్లో ఎన్నో హామీలను కురిపించి,తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత సిఎం చంద్రబాబు ప్రజలకు చేస్తున్న మోసాలు పట్ల అన్నివర్గాల ప్రజలు చాలా కోపంగా ఉన్నారన్నారు.బాబు మోసాలను జగనన్న సైనికులు ప్రజల్లోకి తీసుకెళ్లి బలంగా వివరించాల్సిన బాధ్యత వైసీపీ శ్రేణులుపై ఎంతైనా ఉందన్నారు. ప్రజావ్యతిరేఖ విధానాలకు పాల్పడుతున్న కూటమి పాలన విధానాలకు వ్యతిరేఖంగా ప్రజలతో మమేకమై ప్రభుత్వంపై మరో పోరాటం చేసేందుకు జగనన్న ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని ఆమె వివరించారు.ఏపీలో ప్రభుత్వ పాలన గాలికి వదిలేసి,రాజకీయ కక్ష్య సాధింపు చర్యల్లో భాగంగా సిఎం చంద్రబాబు రెడ్ బుక్ రాజ్యాంగం అమలు పరుస్తూ వైసీపీ ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకు లపై తప్పుడు కేసులు బనాయించడమే తండ్రి కొడుకులు ధ్యేయంగా పని చేస్తున్నారని ఆమె తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. కూటమి నాయకుల తాటాకు చెప్పుళ్లకు జగనన్న సైనికులు భయపడే ప్రసక్తే లేదన్నారు.సర్పంచ్ వాగేష్ మాట్లాడుతూ కూటమిప్రజలకుచేస్తున్నమోసం,దగా తదితర అన్యాయా లను జగనన్న సైనికులు కలసి కట్టుగా,సమన్వయంతో గడప గడపకు వెళ్లి ప్రజలకు స్పష్టంగావివరిద్దామని అయన కోరారు.ఈ సందర్భంగా క్యూఆర్ కోడ్ ఫ్లెక్సీనివారుఆవిష్కరించారు.ఈకార్యక్రమంలోఎంపీపీఈరన్న, సర్పం చులు, ఎంపీటీసీలుహనుమంతరాయ,నారాయణ గౌడ,తరకారి నాగభూషణ, తదితర ప్రజాప్రతినిధులు,పార్టీప్రతినిధులు,నాయకులుజెకెనరసింహామూర్తి, యంజెరప్ప, జోగింద్ర,శివకుమార్,అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# విశ్వకవి నోబెల్ బహుమతి గ్రహీత శ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి

**హిందూపురం ఆగస్టు 07 మనం న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా,లేపాక్షి శాఖా గ్రంధాలయం నందు విశ్వకవి నోబెల్ బహుమతి గ్రహీత శ్రీ రవీంద్రనాథ్ఠాగూర్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా రవీంద్రనాథ్ఠాగూర్ఛిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు రచించిన పుస్తకాలను పుస్తక ప్రదర్శననిర్వహించడంజరిగినది. వారు రచించిన పుస్తకాలు గురించి పాఠకులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఆర్ మల్లికార్జున మరియు గ్రంథాలయ సిబ్బంది మంజునాథ్ రెడ్డి మరియు సచివాలయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# లేపాక్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలకు విశేష స్పందన

- తెలుగును మరువవద్దు - హిందూపురం మునిసిపల్ వైస్ ఛైర్మన్ బలరామిరెడ్డి - తెలుగుభాష అభ్యున్నతిలో లేపాక్షి ఫౌండేషన్ ముందుంటుంది - వడ్డి సుధాకర్



**హిందూపురం, ఆగస్టు 07 మనం న్యూస్ :** లేపాక్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన వ్యాసరచన వక్తృత్వ పోటీలకు విద్యార్థులు హాజరయ్యారు. పోటీ ప్రారంభ కార్యక్రమంలో భాగంగా హిందూపురం మునిసిపల్ వైస్ చైర్మన్ బలరామరెడ్డి తెలుగు భాష పట్ల లేపాక్షి ఫౌండేషన్ వారు చేస్తున్న సేవలు అద్భుతమని, తెలుగు బాషను మరువకూడదని తెలిపి విద్యార్థులకు శుభాభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో వడ్డి సుధాకర్ మాట్లాడుతూ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా హిందూపురం, ధర్మవరం కేంద్రంగా ఈ పోటీలు నిర్వహించామని, గెలుపొందిన వారికి బహుమతులను తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా 28 వ తేదీన ఏర్పాటు చేయబోయే కార్యక్రమంలో అందజేస్తామని తెలియజేశారు. హిందూపురం కేంద్రానికి లేపాక్షి, చిలమత్తూరు, హిందూపురం, పరిగి, మడకశిర, గోరంట్ల, కదిరి, ఎన్.పి.కుంట, పెనుకొండ, అగళి, రొళ్ల మండలాల నుండి రాగా, ధర్మవరం కేంద్రానికి ధర్మవరం, బత్తలపల్లి, కొత్తచెరువు, పుట్టపర్తి మండలాల నుండి పాఠశాల కళాశాల విద్యార్థులు వ్యాసరచనలో పాల్గొన్నారని, విజేతల వివరాలు త్వరలో వెల్లడిస్తామని లేపాక్షి ఫౌండేషన్ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ తెలిపారు.

# అట్టహాసంగా శ్రీ వెంకటేశ్వర స్కూల్ ఆఫ్ నర్సింగ్ వార్షికోత్సవ వేడుకలు

■ పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎల్కెపి కార్యదర్శి పద్మజ, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఈశ్వర్






**అనంతపురం ఆగస్టు 7 మనంన్యూస్ :** విద్యారంగంలో గత మూడు దశాబ్దాలకు పైగా విశేష సేవలందిస్తున్న జయం ఎడ్యుకేషనల్ సొసైటీ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ వారి శ్రీ వెంకటేశ్వర స్కూల్ ఆఫ్ నర్సింగ్ వార్షికోత్సవ వేడుకలుగురువారం స్థానిక జయమనెమ్మ కళ్యాణ మండపంలో అట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమానికి విద్యాసంస్థల కరస్పాండెంట్ పత్తి చంద్రశేఖర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎల్కెపి కార్యదర్శి పద్మజ, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఈశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యా రంగానికి పత్తి కుటుంబం అందిస్తున్న సేవలు ఎనలేనివన్నారు. మూడు దశాబ్దాలకు పైగా వారు ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎంతోమంది పేద విద్యార్థులకు విద్యను అందించి వారు జీవితంలో అత్యుత్తమ స్థానాల్లో స్థిరపడేలా కృషి చేశారన్నారు. శ్రీ వెంకటేశ్వర స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు ఇప్పుడు దేశవ్యాప్తంగా పేరెన్నిక గన్న వివిధ ఆస్పత్రుల్లో సేవలందిస్తుండడం అభినందనీయం అన్నారు. పత్తి చంద్రశేఖర్ కార్య దక్షత కలిగిన వ్యక్తి అని, ఆయన ఆధ్వర్యంలో ఈ విద్యాసంస్థలు మరింత అభివృద్ధి చెందడంతోపాటు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని విద్యార్థులకు ఎంతో విద్య చేయూతనిఅందిస్తాయిఅనడంలోసందేహమేలేదనిమాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిఅన్నారు.అనంతరంవిద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# చేనేత డిజైన్ డెవలప్మెంట్ జాతీయ అవార్డును అందుకున్న ధర్మవరం నాగరాజు




**ధర్మవరం ఆగస్టు 07 మనంన్యూస్ :** న్యూఢిల్లీ లోని భారత్ మండపంలో 11వ జాతీయ చేనేత దినోత్సవం గురువారం ఘనంగా జరిగింది. కేంద్రప్రభుత్వం నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేశ నలమూలాల నుంచి వందల మంది చేనేత కార్మికులు అతిధులుగా హాజరయ్యారు. ముఖ్యంగా సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన ప్రముఖ చీరల డిజైనర్ జుజారు నాగరాజు చేనేత డిజైన్ డెవలప్మెంట్ లో జాతీయ స్థాయి అవార్డును అందుకున్నారు.కేంద్ర చేనేత, జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్, హిమాచల్ పార్లమెంట్ సభ్యులు కంగనా రనౌత్ (ప్రముఖ సినీ నటి), చేనేత విభాగం కమీషనర్ ఎం. బీనా,ఇతర శాఖల మంత్రులు, అధికారుల సమక్షంలో జూజారె నాగరాజు ఈ అవార్డును అందుకున్నారు.కాగా జుజారే నాగరాజు ఈ అవార్డును అందుకోవడం పట్ల ఆంధ్రప్రదేశ్ కు చెందిన చేనేత కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. జూజారె నాగరాజుకు అభినందనలు తెలియజేసారు.



గోరంట్ల, ఆగస్టు 07, మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్ల పంచాయతీ పరిధిలోని సింగిరెడ్డిపల్లి గ్రామంలో త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడంతో గురువారం టిడిపి మండల నాయకులు పాల్గొని ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు, కార్యక్రమంలో ఆర్డబ్ల్యూ ఎస్ ఏఈ మోహన్, మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, సర్పంచ్ సరోజ నాగే నాయక్,నిమ్మల శ్రీధర్,రవి నాయక్,ప్రభాకర్, రమేష్ రెడ్డి, రోహిత్,గంగం పల్లి సుబహన్, అంజి,శ్రీకాంత్తో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమృత్ మహోత్సవంలో భాగంగా అనంతలో హర్ ఘర్ తిరంగ ర్యాలీ



**అనంతపురం, ఆగస్టు 07 మనంన్యూస్ ప్రతినిధి :** అజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం హర్ ఘర్ తిరంగ ర్యాలీని నగరంలోని డిఆర్డిఏ కార్యాలయం నుంచి నగం పాలక సంస్థ కార్యాలయం వరకు నిర్వ హించారు. జిల్లా పర్యాటక అధికారి, నోడల్ అధికారి జయకుమార్ బాబు, మెప్మా పిడి విశ్వజ్యోతిల ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ ర్యాలీ జరిగింది.ఈ సందర్భంగా జిల్లా మెప్మా పి.డి విశ్వ జ్యోతి మాట్లాడుతూ అజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలతో తిరంగ ర్యాలీలు నిర్వ హించా మన్నారు. జిల్లా అంతటా స్వయంసహాయక సంఘాలు తిరంగ మేళాను నిర్వహించడం జరిగిందన్నారు. తిరంగ రంగు థీమ్ వస్తువుల అమ్మకం, సెల్ఫీ బూత్ లు ఏర్పాటు చేశామన్నారు. అనంతరం జిల్లా పర్యాటక అధికారి జయకుమార్, డిఆర్డీఏ పిడి శైలజ,మహిళాసమాఖ్యఆధ్వర్యంలో నగరంలోని జేఎన్టీయూ రోడ్ లో మహిళా సమాఖ్యకార్యాలయం నుంచి జేఎన్టీయూ ఆడిటోరియం వరకు తిరంగ ర్యాలీని నిర్వహించారు.ఈకార్యక్ర మంలోఆయాశాఖలఅధికారులు, సిబ్బంది, మహిళా సమాఖ్య సభ్యులు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

